| **Headline**: BharatNet to offer big bang broadband (INFOCOM EVENT) | |
|---|---|
| **Source:** Andhra Jyothy | **Date:** 04 December 2015 |

# రెపో మొండి కత్తి : అరుంధతి

కోల్‌కతా : రెపోరేటు పదును లేని కత్తి వంటిదని, బ్యాంకులు వడ్డీ రేట్లు సవరించడానికి అది ఏ మాత్రం అనువైన సాధనం కాదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) చైర్‌పర్సన్ అరుంధతి భట్టాచార్య వెల్లడించారు. రెపోరేటు తగ్గింపునకు దీటుగా బ్యాంకులు వడ్డీరేట్ల ప్రయోజనాన్ని కస్టమర్లకు పూర్తిగా అందించాలని ఆర్‌బిఐ హెచ్చరిస్తుంటే ఆమె భిన్నమైన స్వరం వినిపించారు. బ్యాంకులు నిధుల కోసం మార్కెట్ రుణసమీకరణ మీద కాకుండా డిపాజిట్లపై ఆధారపడడమే అందుకు కారణమని ఆమె వివరించారు. 97 శాతం రుణభారం తమకు డిపాజిట్ల రూపంలోనే ఉన్నందు వల్ల రెపోరేటు తగ్గినంత మాత్రాన తమకు నిధుల వ్యయభారం తగ్గదని ఆమె పేర్కొన్నారు. అదే విదేశాల్లో అయితే బ్యాంకులు నిధుల కోసం మార్కెట్ రుణాలపై ఆధారపడతాయి గనుక రెపోరేట్లకు అనుగుణంగా వడ్డీ రేట్లు సవరించడం సులభమని ఆమె అన్నారు. 2013 సంవత్సరంలో ఆర్‌బిఐ రెపోరేటును మూడు శాతం పెంచగా బ్యాంకులు ఆ భారం మొత్తాన్ని కస్టమర్లపై వేయలేదని ఆమె చెప్పారు.




ఇన్ఫోకామ్ సదస్సులో వేదికపై ఎస్‌బిఐ చైర్‌పర్సన్ అరుంధతి భట్టాచార్య, ట్రాయ్ డైరెక్టర్ జనరల్ ఆర్‌ఎస్ శర్మ, ఎన్‌ఎస్‌ఇ మేనేజింగ్ డైరెక్టర్ చిత్ర రామకృష్ణ